ఆంధ్రభూమి వివిధ వాఙ్మయోపన్యాసాలు

ఆదివారం 9-4-1972

సీరియల్ నవల

# సుగంధి

(గతవారం తరువాయి)

(14)

—శ్రీమతి పరిమళా సోమేశ్వర్

హైదరాబాద్ వెళ్ళిన తరువాత ఆరు నెలల వరకు ఆతాపరజాపరి ఆలా టలు వదలనికి, భర్త మనస్తత్వాన్ని అర్థంచేసుకోవటానికే సరి సరిపోయింది సుగంధికి.

కొత్తగా పెళ్ళయిన యువతి యువకులకు పెళ్ళయిన కొద్దిరోజులవరకు శారీరక సుఖాలను గూర్చి తప్ప మరో ఆలోచన ఉండదు కనుక భార్య వర్ణన నిమ్నస్వరూపం అన్నీ ఒక వింత రోజులో మైకములో దాగిఉండటయే క్రమంగా ఆ మైకం విడిపోయిన తరువాత భార్య సహజ వక్రతి బయటపడటం ప్రారంభిస్తుంది అప్పుడే భార్యా నిజంగా వైవాహిక జీవితాన్ని ప్రారంభించేది

వివాహమైన తొలి దినాలో భర్తలోని పురుషత్వాన్ని మాత్రమే చూడగలిగిన సుగంధి తరువాత క్రమంగా అతని వ్యక్తిత్వాన్నికూడా చూడటం ప్రారంభించింది

తనకు ఊహ తెలిసిననాటినుండి తననా పేరుపైన వ్యక్తులు చాలా వివరాల్లో, లేదా కొన్ని ముఖ్యమైన వివరాలలో తనకు పూర్తిగా ఏకీభవించే మనస్తత్వం కలవారే అలాటి వ్యక్తులనే సుగంధి ప్రేమించేది.

కాని తాను ప్రేమించవలసిన భర్తకి తనకి చాలా వివరాల్లో పోలికే లేదని గ్రహించిన సుగంధి నిరుత్సాహపడిపోయింది అతని ఉద్యోగం, అతను సంపాదించే మనుషులూ అన్నీ తనకు కొత్త కొత్త విషయాలకు సాధ్యమైనంత త్వరలోనే పాతబడటం అలవాటు చేసుకున్న సుగంధికి బాధకలిగించిన వివరమేమంటే యీకొత్త పరిసరాలు, వ్యక్తులు తాను కోరుకునే ఆదర్శాలకూ, ఆశయాలకు ఏమాత్రం సరిపడనివారు.

ఒకరోజు శేఖరం దిగాలుపడిన ముఖముతో యింటికి వచ్చేడు. "ఏమిటలా ఉన్నారు" అని సుగంధి అడిగితే అతనిచ్చిన సమాధానం యిది శేఖరం బాస్ అయిన ఛీఫ్ ఇంజనీరు రామనాథం గారి కూతురు ఇందిర ఉమెన్స్ కాలేజీలో బియ్యే రెండవ సంవత్సరం చదువుతోందిట. ఆమె కాలేజీలో జరగబోతున్న ఏదో పంక్షనుకు ఒక మంత్రిగారు వస్తున్నారట ఆ పంక్షనుకు ఆమె ఒక నాట్యరంగ పోర్డరుగల ఆకు వచ్చని రంచివట్టు చీరను తప్పనిసరిగా కట్టుకుతీరాలిట ఆమె కనుక ఆ చీరను కట్టుకోకపోతే ఆ పంక్షనే ఆగిపోతుందన్న అర్థం వచ్చేలా తండ్రితో గారాబాలు గుడుస్తూ చెప్పిందిట. దాంతో ఆయన శేఖరాన్ని పిలిచి తన కూతురు కోరిన చీరను తెచ్చి యిమ్మని ఆజ్ఞాపించారట:

"అయిన మిమ్మల్ని తీసుకురమ్మనరు మెదుకు: బాళ్ళకు సెలవ్వలేరా?" అనడిగింది సుగంధి అప్పటికి విషయం బోధపడక:

"నీ మొహం: ఇంత వివరంగాచెప్పినా నీ కర్థంకాలేదూ: ఆ చీరను నేనే నాదబ్బు పెటికొనివ్వాలిట"అన్నాడు శేఖరం

"మీరెందుకు కొనివ్వాలి: బాళ్ళకుదబ్బు ల్లేవా?"

"బాళ్ళదబ్బు ఖర్చుపెటి కంచి వట్టు చీరలు కొనుక్కుంటే యింక ఆయన హోదాలోఉన్న గౌరవతనమేముంది: తన క్రింద ఆఫీసులో పనిచేస్తున్న నా లాటి దొర్యాగ్యుడిజెబు కాశిఅయితేతప్ప ఆయనకు తృప్తిగా నిద్రపట్టదు "

"మీకుపట్టే శీతం పట్టుమని ఐదువందలన్నాలేదు అందులో వందరూపాయలను ఇంటికివంపితే మిగిలినరెండువందలతోనూ నెలంతా ఎలా గడపటం?" సుగంధి అశ్చర్యానికి అంతులేదు.

"అందుకేగా నాబాధ: అసలే టెంపరరీ ఉద్యోగమట్టి నిన్న మొన్న ఉద్యోగములో చేరినవాడిని. ఆయన కోరినట్లు చీరకొనియ్యకపోయేనంటే ఏదో ఒకపంక పెటి నాఉద్యోగాన్ని ఊడించేయగల సమర్థుడు ఆయన"అన్నాడు నిట్టూరుస్తూ.

ఆనెల యింటికి వంపవలసిన వందరూపాయలూ వంపకపోవటంతో శేఖరం తండ్రి దగ్గరనుండి ఒక సుదీర్ఘమైన లేఖ వచ్చింది అందులోఉన్న నీతులన, సామెతలను చదివి అర్థం చేసుకునేటప్పటికి సుగంధికి తలనొప్పివచ్చింది: శేఖరం ఎలాగో పరిస్థితులన్నీ వివరిస్తూ తండ్రికి ఉత్తరం వ్రాసి "మిగతావివరాలు వ్యక్తిగతంగా తలుసుకున్నప్పుడు మాటాడుకుందాం ఇప్పుడు చిరంజీవి సౌభాగ్యవతి అయిన సుగంధి మూడునెలల గర్భిణి" అంటూ ఉత్తరాన్ని ముగిచేడు

అనుకున్నట్టు తనకోరినచీరనుకొనుక్కు వచ్చిన శేఖరాన్ని చూసూనే చిలిపిగా నవ్వి "ఓ...యూనైస్ మాన్: ఇట్స్ సో గుడ్ ఆఫ్ యూ..."అంటూ ఆ చీరను తీసుకుని, అతని కళ్ళముందే ఆ చీరను కట్టుకున్నంతవరిలేసి" యామెనాట్ లుకింగ్ భార్మింగ్ యిన్ దిస్ శారీ" అంటూ అతని కళ్ళలోకి రొమాంటిక్‌గా చూసింది 'అలా' చూసూ ఆ ప్రశ్నవేసిన అమ్మాయికి ఏమిగాడు మాత్రం సంతోషాన్ని కలిగించే సమాధానం యివ్వకుండా ఉండగలడు: అందుకే శేఖరం సర్వాన్నీ (ఆకలిరికి ఆ చీరను తన డబ్బుతో కొన్నానన్న సంగతిని కూడా) మరచిపోయి. "వైఫ్ అంటూ మళ్ళీ విరిగిపడి నవ్వేడు

కాని సుగంధిమాత్రం కొయ్యబొమ్మలా చూస్తూ కూర్చుండిపోయింది ఆ రాత్రి అతని పరిష్వంగంలో ఏమాత్రం సుఖాన్ని పొందలేకపోయింది నరికదా యింకా పళ్ళు బిగబిగవుండిపోయిందికనుక కానిగత్యంతరం లేదు ఇవమన్నా లేకపోయినా ఆఖరికి మనసులో అసహ్యించుకుంటూనైనా సరే భర్తకి ఆనందాన్ని కలగజేయటం పతి పతిల లక్షణం

ఆ ఇర్నాడు భర్త ఆఫీసుకు వెళ్ళిన దగ్గరనుండి మళ్ళీ సాయంత్రం తిరిగివచ్చే వరకు. అదే విషయాన్ని తలచుకుని మనసంతా పాడుచేసుకుంది సుగంధి

అలాటివి పరికొన్ని సంఘటనలు సుగంధికి భరింపదనేకాక అసలు 'సెక్సు' అంటేనే అసహ్యం కలిగించేటు చేసినయ్

సుగంధికున్న లోకరీత్యా చాలా బుద్ధిమంతుడు ఎదుకంటే అతనికి తాగుడు చేకాలు పరిజ్ఞానం మొదలే సదుర్వ్యసనాలేవీ లేవు

కాని సుగంధి దృష్టిలో మాత్రం అతనంత దగాకోరు చపల హృదయుడు పరోక్షుడుండడు

ఇంట్లోపనిచేసేపిలదగ్గరనుండి బజార్లో నడిచిపోయే పేపీలు యానలవరకు వతి ఆడపిల్లనూ వళ్ళంతా కళ్ళు చేసుకుని చూస్తాడు శేఖరం దూరగాయలమ్మే కురవాంతోను పాలుతచ్చిచ్చే పొరతోను. కాలేజీలో చదివే లావణ్యాలతలతోనూ ఎవరితో మాట్లాడుతున్నా, అతని కళ్ళల్లో చెదపుల వంపుల్లో ఏదో లాలస. తృప్తి ఉన్నట్టు తోనుంది ఒక్కమాటలోచెప్పాలంటే అతనికి స్త్రీఅంటే వ్యక్తిగా యేమాత్రం గౌరవలేదు అమె ఒక ఆడజంకువు జీవితంలో ముఖ్యావసరమైన నెమ్మని సంతృప్తికోసం పురుషుడి కోరకు వస్తుపించబడిన పాణి స్త్రీ అందుకే ఎంత సేపూ స్త్రీల శరీరంలోని సంపుపొంపులను గూసి ఆనందిస్తాడెతప్ప వాళ్ళ హృదయంలోని లోతుపాతులను తెలుసుకునేందుకు ఎమాత్రం ప్రయత్నించడు ఇవన్నీ శేఖరి యెదల సుగంధికిగల అభిప్రాయాలు.

తన భర్త పవరిన అలాఉండటానికి ఆయా స్త్రీలు కూడాబాలావరకు కారణాలు తనచదువుకునే రోజులో ఎవ్వరూ స్త్రీలను స్త్రీలుగాచూడలేదు అఆవసరం. అవకాశం తనకికలగలేదు కాని యిప్పుడు ఒక స్త్రీగా, ఒకపురుషుడిలాగ్రహించేటి స్త్రీలనుచూసూ చేసుగంధికి యిదివరకెన్నడూ తనపదని భయంకర సత్యాలు వాళ్ళలో కనపడసాగినయ్

నమాజపు కట్టుబాట్లకు, భయపడి గాని మరిన చెదంకుగాని, భయపడ యీలోకములో నూటికి తొంభైతొమ్మిదిమంది స్త్రీలు పవిత్రంగా ఉంటూతున్నా నిజానికి ఏ ఒకరిద్దరో తప్ప ఆనరెన శీలవతులు యీ ప్రపంచంలో ఉండనేఉండరు ఈ మాటనే ఒక వ్యభ్యాత అంగ విమర్శకుడంటే తను ఒకవ్యక్తి చాలాకోపం తెచ్చు

(మిగతా 42 పేజీలో)

# చేబ్రోలు "సరస్వతీ" రామాయణము

(గతవారం తరువాయి)

ఉద్దేశం విశదముండు నరశేనరపేనరి పీని
పోనరం
బేనరి లేనిదీ యనురుడేనరి లానిన
రోనగాడు బా,
జానన కోశలంబతిశయంబు బలిదతి
నూతనంబు. మా
యానదుపరి పీడురడు నచ్చెరు పయ్యెడి
పీని తత్వముల్

ముద్దుగు నలంకార రేఖ-పదలాలిత్యము-భావ లాసము కవయు తిరవనశైలి యీ పద్యమున గోచరించుచున్నది

మొల్ల వల్మీకుల రామాయణ పూర్వ భాగమె వాసరకాని, నరస్వతిదేవిగారు 'ఉత్తర రామకథను అనుసంధించి తమ రామాయణమున కొక విశేషము గల్పించుకొన్నారు ఉత్తరకాండమున సీతారాముల వనవిహార లీలావర్ణనమున కవయిత్రి లోకోత్తర వర్ణనానైపుణి లోకోత్తమముగ నున్నది వనంతే ఋతువులో మరుని పొదుపు మెళ్ళపటు మోదుగలు పూచెను. నిలువదన పొందర్యమునుజూచి "వనలక్ష్మి" మనుగు దీనినదకు. చివురులరంధ్రంబులచిలో జెంగావి చీరగట్టిన శృంగారపు టువిదల వలె నున్నవట మాధవ సమాగమమునకు వనలక్ష్మిని సుందరముగ తయారుచేసిరి.

సీ॥ పల్లవమ్ములె పదపల్లవమ్ములగాగ
లలిత వలిత దేహవల్లిగాగ
రంభాస్తంభములె రంజితోరులుగాగ
జంఘరములు శేఖరంబుగాగ
నంబోరుహంబులె యానవద్మములుగ
విరులవుప్పొంగికలి పేదిగాగ
చక్రవాకంబులే నవభరంబులుగాగ
నవకుట్మలంబులే నగపుగాగ

గీ॥ కలువ పూపులసయసయుగ్మములుగాగ
పక్షి బృందములే భూషణద్విపములు గాగ
వచ్చె నవయౌవనాంగియై వనలతాంగి
దవునితో పెన్నెలలనిగ్గు తాండవింప"-

తిక్కనాదులవలె నీయమయి సీతారాముల వనవిహారము నిపులముగా వర్ణించెను. వనవిహార శేషలో సీతను రాముండిట్టు వర్ణించును

సీ॥ తళుకారు బాలుచూపుల బెదంగులుగాగ
నిన్నకాటుక రేక వన్నెగలిగి
నకలంక చంద్రబింబానవంబగు
దరహాస చంద్రికల దళము కొయ"

అవనంలోని నరోపవనం కవిత్వ రీతికి మధురోదాహరణం

"నవజాత వనజాత నవసిధురనవిత
మధుకర కులజాత మధురగీత
మిందీవ రోత్పల బృందావలంబిత
కోకకోలాహల కులితకూల"-

జానలు దోయిలడిన జానకి విలాప పటుమ కరుణ రసోల్లాసము.

ఉ॥ బాళ్ళకుటు లాడెనో, మనసు పిల్లవ
యంబయి పోయెనో, కటా
మక్కువ మాయమయ్యెనో కుమారః
స్వసౌఖ్యము గోరియున నన
స్నక్కడ నిల్పదయ్యె గద హా: యిక
నేటికిః మేన బ్రాణములో
ప్రక్కలుగాదె: వాదుపది వ్రణమొ
వేటి కఠోరబాక్కులనః

ఉ॥ "స్వామిని విడి దేహమున ప్రాణము
నిల్వద-యీ భవంబులో
రాముని చూచుకాలమిక రాదు కృపా
రహితాత్మక నొచువే

## ఇరివెంటి వెంకటరమణ

నేమిటనంబులవ గలంచి యెగ్గొనరించి
రివోగదా, యిటుల్
లామనమేలు: దీపుదని తప్పక చెప్పము
నాదు మాటగాన్"

మండోదరి పాణ్ణపియనిచరణమునం బొందిన పేదనమునం గూడ కవయిత్రి సామర్థ్యమున కొనిపించినది. కొన్ని పద్యములిట నుటంకింతును:

"ఎందరు చెప్పినన్ వినక హేయనుకుం
ఉ॥ నందననిచ్చి పుష్పకవిమానము దెచ్చి
బునుం గోరి దారుణి
తివే మనోహరః
పొందుగ వెంటనంటుటకుం బోలదు
మత్పిత్వ రావమంట, నే
దందము కాలమున్ గడువకాలదు
కానన చంద్రికాగతివో"

ఉ॥ న్యాయంబులో చెలువారవినలిని దివ్యా
"ఆ సౌజాసము లాదమత్కృతులు
బాహానంబు లాశోగవి
రామదండల్లక
లాసంబంబు వియన్నదీ స్థలిని లీలాశ
గైగొంటిమ
బ్నా సౌభాగ్యములింకలేపగద, బాధా:
దైత్య దూరామణీ:
—ప్రాణ నమానమైన భర్త పోయిన
నా దుఃఖము నతీమములైనవారికి దున్నతా

కోటి నుంచి, ఎలిల్ బాలిదూడలుభంగ
శరమున మకుటంబు నెలుపు మగుల
ఖర్వయుండలముగ్గ పుటితరల్బాడులు
బుదయార్కి బింబంబు బదుటుమాన
విశ్వంబులు నృతిలుపువేలపుటలన

అమ్మి పొర్కిలిశాంత చిమ్ముచుండ
గి॥ శంఖ చక్రంబు కలుపంబ కలుపుచూత్ర
శరల భరియించు చరిమము గోసుకలయు
ఎఱయ కిల్మాంబరము కలి మిసుకు
పసగ

"గోసలేంద్రుండు ప్రకుంఠలాసు
కయ్య"

క్రమముగు ప్రకుంఠ లాశాంతైన కోసలేంద్రుని పరిమాన ప్రభవమును కవయిత్రి కళ్ళార గాంచినటుగ వర్ణించినది

"సిరిపుటలి లిచెడి చిన్నారిమామ
కనూరి రామము కాంతులిను" చిన్నదుటి
"అరుణాధరంబుపై సమ్మతమ్ము
వర్తించు

దురహాస చంద్రికల దళము కొయ"
చిన్నపట

కరుణతులలోతు మాట లోకములదసం పగా అలయ హాస్యము కొన్నతమైన హింసచుచున్నదిట

కవయిత్రి "చిప్పమూర పుండరీకము" నకు-సంబంధ్ధ లేర్పరించినది ఒకోక్క కర్మలో ఒకోక్క గ కలుగుచుంటుంది. ఒకోక్క కర్మను వివరముగ. చుటుకుగ వర్ణించినది కవయిత్రి ఒక కవ్యాత్మ తర సౌభాగ్యము సరయుదము

సీ॥ మాధవ: గోవిందః మధుసూదనుడు
యనిపి
పల్కు కీరమ్ముల ప్రజలరవము
శ్రీ వత్సలాంచనా: శ్రీనిధి: యనపిల్చు
రాజహంసల రుచిరస్వనంబు
కమలామనోహరా: కొలువులంతాత
నీలవర్ణయను నెమలి కేక
చక్రపాణి: హరి: సరసిజాక్షుయను
గండు గోయిలల చొక్కంపుటుతము

గీ॥ హయనివిశంబు తర్కిపేయంబుగాగ
పగయు లగయును గానల వారకంబు
నెగులు తగులును కోరయ నిత్యమాత
సలదు వికుంఠనిలయ కథాంతరములు
నవమకక్ష్యలో శ్రీ నా థు న ఖ వన
లావణ్య వివా వంపర్తిని యుగ శ్రీలక్ష్మి
దర్శనము అరిగినది.

మ॥ తతకుంజెక్కుల రత్నకరిలల నొంద
ర్యంబు హెచ్చువ. సి
ద్ధుల ముద్రామణిహారములో మెఱయగా
మాణిక్య మంజీరములో
గలుగల్లంచని మోయగాగలన నిలా
మానతులోల్పలా
బలిమీలంగ్రహరి దేవవచ్చ వతికిన్
లజ్జాంతయై మొక్కినన్
శ్రీనాథుండమన్నాడు నూడుడు-ఆనంద
ఇజా విధానము

(తరుణిం గూర్చని కొంగిటన్ పిలిచి)
'బాంధా: వాడు పిలవికో
ఎదసాపేశము: మాపినంతటనేదూర్వి
లేక మి తలినా
ధరణి దేవిని గూడిపచ్చి సనుం జింతా
ఖాంలో ముంచిలి
సరసీజాక్షులనెట్టునమ్మనగునీచంబంబు
లాహంచిపన్

—ఎర్రన్నతి—

శ్రీ॥ ఈ రామాయణమున బలించబడు
సత్వ త్వంబులు లెన్నేనియుగ
దారాళంబుగ జెసినట్ట ఫలములో
తత్వంబుగానన్ను
సారామాద సుఖంబులున్గలుగు
సత్వంబులనుసగలు
బారమ్యంబుగ వంశవృద్ధి యసుగుపు
ఖబుల్ కలిగ్గువ్వుడుపు

"వసిత్తమయిది-పరమ సాధ్వ
సరస్వతీమతల్ల-సరస్వతి
రమణుల తలకును పొగడు సరస్వతి
పుదుర కవిసం హృదయసదసుజ
లరాంరామయిపోయింది
రామ కవుణరాశిలు
రమణీయ మీర్మిత చిరసు ఫలసిద్ధు.

(అయిపోయింది)

# ఈ జీవితంలో సమ్మతి లేదు

సారధి ఆరోజు ఆఫీసులో ఏ పనీలేయక పోతున్నాడు చేద్దామని ఎంత ప్రయత్నించినా మనసు నరి వరి విధాల పోతోంది దీని అంతటికి కారణం ఈరోజు బస్టాండులో తను జీవితంలో కనువించదని తను యిక చూడలేనని అనుకున్న ఆమె కనువించింది ఆమె బాలకం చూసుంటే తన మనసు తీరని వ్యథకు లోనయింది దీని కంతటికి ఒక వేళ తనే కారణమేమో తను అలాటిపని తరువాత దాదాపుగా పూర్తిగా మరచిపోయిన ఆమెను గురించి యిన్నేళ్ళ తరువాత ఆలోచిస్తాడని బహుశా ఎవ్వరూ తలచలేదు సారధి.

పదిహేనేళ్ళ క్రితం.....

సారధి అప్పుడే ఒక్కొక్కమెట్టు ఎక్కి కాలేజీ మెట్లు ఎక్కుతున్నాడు లిస్టులో పేరు వచ్చిందో లేదో చూసుకునేందుకని కోతీ బస్సాపులో నిల్చున్న సారధి మొదటి సారిగా ఆమెను చూశాడు. ఎవ్వరినియినా యిట్టే ఆకర్షించుకొనగల ఆమె అలంకరణ సారధిని గూడ ఆకర్షించింది చాలా అందగత్తె అనుకున్నాడు. ఈ లోపల బస్సు వచ్చింది తనతో పాటుగా ఆమె గూడ బస్సు ఎక్కింది. బస్సులో రద్దీమూలంగా యిద్దరు కాస్త దగ్గరగానే నిలబడవలసి వచ్చింది మళ్ళీ ఆమె అందాన్ని అలంకరణను జేరీజు వేసుకునే అవకాశం కలిగింది సారధికి. ఈ లోపల కాలేజి స్టాపువస్తే దిగిపోయాడు తనతో పాటుగా ఆమె గూడ దిగింది ఇద్దరూ గూడ కాలేజిగేట్ దగ్గరకు పోయి లిస్టులో పేరు చూసుకుంటున్నారు సారధి సంతోషానికి అంతులేదు ఇంజనీరింగులో తనకు సీటు వచ్చింది ఇన్నిరోజులుగా తమ, తన తల్లిదండ్రుల కన్నకలలు యిప్పుడు ఫలించబోతున్నాయి అనుకోకుండా ఆమె వైపు తిరిగాడు. ఆమె కళ్ళు మిల, మిల మెరుస్తున్నాయి. అదే సమయంలో ఆమె యితని వైపు చూసింది.

"ఏమండి మీ పేరు గూడ వచ్చిందా" అని అనుకోకుండా ఆమెను పలకరించాడు

"అవునండి" ప్రముఖ సినిమా సమాధానం.

"మీరు సెలక్టయినా" అడిగి స్వాంతం చింది.

"అవునండి".

"మీ పేరు"

"సుధారాణి"

"మీ పేరు"

సారధి.

నమస్కారం వసాంనండి

నమస్కారం

ఇలా మొదలయింది ఆమెతోపరిచయం. ఆమె పోయినతరువాతగాని చుట్టుపక్కల కొందరు పిల్లవైపు చూస్తున్నట్టు గ్రహించలేకపోయాడు సారధి లేని బిడియం, కొంతగాను పుండటంచేత తలవంచుకుని వెళ్ళిపోయాడు

చదువు బాగా సాగుతుందని హాస్టల్లో జాయినయాడు సారధి. చాలా కష్టమైన చదువు కావటంచేత మొదట్లోంచే బాగా చదవాలని, తను పాసయితే యింట్లో వాళ్ళ ఆశలు ఫలిసాయని జాగ్రతగా పుండే వాడు, చదివేవాడు. ఆమెదికూడ యితని లాగే కాని క్లాసులో పుండే తొంభయి మందిలో ఒకరికొకరు కలిసేది చాలా తక్కువగా పుండేది ఆమెగాక కాసులో యింకా ముగ్గురు పుండేవారు. అంతమందిలో ఆ ముగురు పుండగా సుధారాణితోమాటాడే ధర్యం లేకపోయేది సారధికి హాస్టల్లో అప్పుడప్పుడు వీళ్ళనలగురిని గురించి వివర్శినూ, తోళ్ళవేసూ పుండేవారు.తుతూ హంపున్నా ఆమాటల్లో తోళ్ళంటేనుకునేం దుకు భయపడేవాడు సారధి. కాని ఒంటరిగా పున్నప్పుడు ఆ మాటలను గురించి ఆలోచించేవాడు అప్పుడప్పుడు ఒంటరిగా సుధ తనపించినపుడు హల్లో అనుకోవడం తప్ప ఎక్కువగా మాట్లాడేవారుకాదు మొదటి సంవత్సరం పరీక్షలయ్యాయి

హెస్కూల్లో పున్నప్పుడు తలియని ఎన్నో విషయాలు కాలేజీలో ప్రవేశించాక తెలుసాయి అప్పుడప్పుడుద్ధిగూడ పెరుగుతుంది. కొత్తపూహలు, కొత్త ఆలోచనలు మనసును సంతోషంలో ముంచుతుంటాయి గూడ

పేపర్లుబాగాలానినాగూడకాస్తబెరుకుగానే పుంది సారధికి అందుకని రెండవ సంవత్సరం బాగా చదవాలని ఊరికూడా పోకుండ సిటీలోనే రూము తీసుకున్నాడు ఒకరోజు మిత్రులందరూ కలిసి పబ్లిక్ గార్డెన్ చూసేందుకు పోయారు అంతా తిరిగిచూస్తుంటే ఆకస్మాత్తుగా సుధ కనుపించింది

"హలో: క్షేమమా. ముందుగా సుధే పలుకరించింది.

ఆ క్షేమం. మీరు బాగున్నారా.

"ఏదో మీ దయవల్ల. ఆ అన్నట్టు మీరు సిటీలోనే పుంటున్నారా, ఎక్కడ పుంటున్నారు మేం తెలుసుకోవచ్చా తిరిగి ప్రశ్న.

"అబ్బే లేదండి. మా పూరు ఈ పట్టానికి వందమైళ్ళ దూరంలో పుంటుంది. ఏమిటో పూరికిపోవటంయిష్టంలేకయిక్కడే రాంనగర్‌లో దూంతీనుకుని పుంటున్నాను" సారధి జవాబు

అరే, మేముగూడ అక్కడే పుంటున్నాము. తమధ్యబే అక్కడ యిల్లు తీసుకున్నారు వాన్నగారు. అయితే ఒక్కసారి తప్పక మా యింటికి రండి వాన్నగారిని గూడ చూడొచ్చు" అంది సుధారాణి

యీవిధంగా సాగింది సంభాషణ. మరు రోజు తప్పకుండా వాళ్ళింటికి వస్తానని మాటతీసుకుని సుధ వెళ్ళిపోయింది.

జీవితంలో ఒక్కొక్క సంపటపటివిత బాటనే మార్చివేస్తుంది. ఆ సంపటవతో జీవితం కులుపుతిరుగుతుంది. సారధి విషయంలో గూడ అలా జరిగింది.

మరురోజునుంచి సుధారాణి యింటికి పోవటం మొదలయింది. వాళ్ళ నాన్నగారితో కూడ పరిచయం అయింది. రెండు మూడు రోజులతరవాత వాళ్ళ యింటికి పోవటం,టిఫిను తాపీ తాగటంవరకువెళ్ళిచ్చిం పోద్దుపోకపోతే దగరే గదా అని వాళ్ళింటికి పోయేవాడు సారధి సారధి పోయే వరకు ఎక్కడున్నా వచ్చి కూర్చునేది సుధారాణి అలా యిదరుకూర్చుని నిమిషాలు గంటలు మాటాడుతూ గడిపేవారు ఒకరి కొకరు పిడని మనుషుల మాదిరిగా ఆకర్షితులయ్యారు వస్తుతం సారధి ఆమెను గురించే ఆలోచించటంలో కాలాన్ని గడిపేవాడు చదువుమీద ధ్యాస తక్కువయింది

రెండ్రుపవ్వాయి ఇదరూ పానయారు కాలేజిలు తెరిచిన వెంటనే తిరిగి హాస్టల్లోకి వారారు సారధి వస్తుతం సారధి ధ్యాస చదువు మీద నన్నగిలింది. సుధారాణిని ఎక్కువగా చూసూ కూర్చునేవాడు అవకాశం దొరికినపుడల్లా సుధారాణితో మాట్లాడేందుకు వయత్నం చేసేవాడు వసిగలిన మిత్రులు హేళన చేయటల మొదలెటారు అయినాగూడ ఆమెను చూడటం మానలేదు సారధి పదిహేను రోజులతరవాత సారయిరా యిద్దరూ కలిసిమాటాడుకునే వారు అప్పుడప్పుడూ ఉత్తరాలుగూడ రాసుకునేవారు కలుసుకున్నప్పుడలా బాగా చదవాలని, చదువయిన వెంటనే పెళ్ళి చేసుకోవాలనేవరకు వచ్చింది వాళ్ళ పరిచయం అదే వేవంతో చదువుమీద ఎంత శ్రద్ధ తీసుకుని చదువు కుంటామనుకున్నా సుధారాణి రూపమే కళ్ళకు కనిపించేది. పేపిరిరగక పోయేది పలికం ఆ సారి పెయిలయ్యాడు సారధి. సుధారాణి పాసయింది

ఇప్పుడు సుధారాణి సారధి కన్నా ఒక

(మిగతా 50 పేజీలో)

దేవరాజు దామోదర్ రావు

హైదరాబాద్ బాట్లింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

(పార్లే సాఫ్ట్ డ్రింకుల అమోదిత డీలర్లు)

మరియు

శ్రీకృష్ణా బాటిలర్స్ ప్రైవేట్ లిమిటెడ్

(కోకా-కోలా అండ్ ఫాంటా అమోదిత బాటిలర్స్)

సంయుక్తంగా హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలోని వినియోగదార్లకు తమ బస్-కోల్డ్ ఉత్పత్తులకు దిగువ తెల్పిన విధంగా దరలుగలవని తెల్పుచున్నారు.

| | | | |
|---|---|---|---|
| 1. కోకా-కోలా | సీసాకు | 55 | పైసలు |
| 2. ఫాంటా | " | 55 | " " |
| 3. గోల్డ్‌స్పాట్ | " | 55 | " " |
| 4. లిమ్‌కా | " | 55 | " " |
| 5. కిస్మత్ | " | 55 | " " |
| 6. రిమ్‌జిమ్ | " | 50 | " " |
| 7. పార్లే సోడా | " | 25 | " " |
| 8. ఫాంటా సోడా | " | 25 | " " |

"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెరుపు చేస్తాయి..."




కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడుకోండి. చెడు శ్వాసను అరికట్టండి!

## 9-4-1972 నుండి 15-4-1972 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి ఎం. ఏ మేనేజింగ్ డైరెక్టర్, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ (రిజిస్టర్డు) చిక్కడపల్లి మెయిన్‌రోడ్-హైదరాబాద్-20

### మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1; ఏప్రిల్ 15 నుండి మే 14 వరకు)

మీ ఆర్థికస్థితి ఈ వారంలో ఏగాంత యినా మెరుగుగా ఉంటుందని చెప్పాల్సి ఉంది ఈ వారమంతా మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూ వే ఉంటుంది

మీ కుటుంబవాతావరణం ఈ వారమంతా మీకు మనశ్శాంతి లేకుండా ఉంటుంది

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగలవు.

### వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి మృగశిర 1,2 మే 15 నుండి జూన్ 14 వరకు)

మీకుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది. ఈ వారపు పూర్వార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేస్తారు.

మీరీవారపు పూర్వార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగలవు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

### మిథునం

(మృగశిర 3,4. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 నుండి జూలై 14వరకు)

మీరీవారంలో మీముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా బాగానే ఈ వారపు పూర్వార్థంలోనే ముగించివేయ ప్రయత్నించటం మంచిది. ద్వితీయార్థం మీకంతగా అనుకూలించక పోవచ్చు.

మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

మీకుటుంబ వాతావరణం మీకీవారపు ద్వితీయార్థంలో మనస్శాంతి నీయగల్గుతుంది.

### కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష జూలై 15 నుండి ఆగస్టు 14 వరకు)

మీకీవారపు ద్వితీయార్థంలో మందిధన కారక మారింపబడుతూంది. కాని అర్థుతమూ తంగా అధికంగా వే ఉంటాయి.

మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు తప్పక మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది. ఈ వారాంతంలో మీ గృహంలో ఏవైనా శుభ కార్యాలు జరిగే వీలున్నది.

మీరీవారాంతంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల వీలున్నది. కాని మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిచేయక తప్పదు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

### సింహం

(మఘ. పుబ్బ ఉత్తర 1; ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14 వరకు)

మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది కానిద్వితీయార్థంలో మాత్రం మీ వీలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

మీరీవారపు పూర్వార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయి. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

### కన్య

(ఉత్తర 2,3,4. హస్త, చిత్త 1,2; సెప్టెంబరు 15 నుండి అక్టోబరు 14 వరకు)

మీరీవారంలో మీముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా బాగానే ఈ వారపు పూర్వార్థంలోనే ముగించివేయ ప్రయత్నించటం మంచిది. ద్వితీయార్థం మీకంతగా అనుకూలించక పోవచ్చు.

మీ ఆర్థికస్థితి, సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది,

మీకుటుంబ వాతావరణం మీకీవారపు ద్వితీయార్థంలో మనస్శాంతి నీయగల్గుతుంది.

### తుల

(చిత్త 3,4 స్వాతి విశాఖ 1,2,3 అక్టోబరు 15 నుండి నవంబరు 14 వరకు)

ఈవారపు ద్వితీయార్థంలో మీ ఆర్థిక స్థితిలో అభివృద్ధి సాధించుకొనలేక పోతే ఎక్కడికో వెళ్ళి ఏదో సాధించాలనుకోవటం కేవలం తలవిధిత్కృతనం. ఎక్కడికక్కడికి సంతృప్తి పడుతూ సరియైన అవకాశం వచ్చినప్పుడు దాన్ని వినియోగించుకొనగలరు. శుభాలచే జీవితంలో అభివృద్ధి పొందగలుతారు.

2. విజయలక్ష్మి. హైదరాబాద్:- మీ వివాహం ఈ సంవత్సరం అంతరాలంగా తప్పక అవుతుంది. ఉద్యోగంలోకూడా ఉన్నతస్థితి లభిస్తుంది.

3. ఎ. ఏకాక్షర్. హైదరాబాద్:- మీరెల్లెలు తెలివితేటలు వేర్పుకోలేరు. అన్నా వదినలపై గౌరవముంచటం మీ బాధ్యతగా తప్పుతారు. మీ చెలెలు అత్తవారింటిలో జానేదో పరాయి వ్యక్తివనే భావనకు లోనయ్యారు. అమ్మ తిట్టినప్పుడు కాస్త్రటికంగా కోపం వచ్చినా మళ్ళీ ఎలా మరిచిపోయి సేనగా దగరికి చేరుతారో అలాగే అత్తవారింటిలో వారు కోపగించుకున్నప్పుడు కూడా ఏమవుగా వారిలో తంలో బాధకలాగా వ్యవహరించటం మీచెలెలు నేర్చుకోవాలి. ఒకరు బాధలు పెడతారనుకోవటం మన మూర్ఖత్వమే ఎంతటి దుర్మార్గులైనా తనను ఆశ్రయించిన వ్యక్తిని జాలతన్ని దూరం చేయడు తనను వెళ్ళగొట్టించినటు వచ్చినప్పుడు మాత్రమే ఎవ్వరికైనా అయిష్టత కలుగుతుంది. పరోమాట బాధలని వెళ్ళి చేసుకున్న ఏ తప్పు అయినా తన భార్యను ప్రేమగా చూడక పోవటం అందూ ఆరగదు భార్యామూర్తిగా వరిస్తే మాత్రమే మగవారికి అహం రెట్టింపని ఆమెపట్ల విర్లక్ష్యంగా ఉండటం పొరపాటౌతుంది.

మీకుతెలివితేటలు ఉంటే మీభావమరిదిని మీదినమర్చింపండి. ఆయనకు ఒకమంచి స్నేహితుడుగా వ్యవహరించండి. అంతటితో మీచెల్లెలి సమస్యలు పరిష్కారపై పోతాయి.

4. కె. గంగాధర్. ఆదోని:- మీ అమ్మగారి ఆరోగ్యం ఈ సంవత్సరం పూర్తి ఆయోమయంగానే సాగుతూ అవుతుంది. ఆమెకు మందులు అక్కరలేదు రోజూ ఉదయమూ, సాయంత్రమూ మీరు కొద్ది సేపు ఆమెవద్దకూర్చొని మంచిపాటిని కలించే కబురు చెప్పండి. మీ పిల్లలిని ఆమెవద్ద ఆడుకోమని చెప్పండి. మీ కార్యక్రమం ఆమెకు అక్కరలేదు. అది చేయకపోతే మీరు మరింత ఎక్కువగా డబ్బు మందులకై వెచ్చించాల్సి అర్థుతీయడం తప్పనిసరి అవుతుంది.

5. యం.పాపిరెడ్డి. రంగం, కాడపగర్:- ఈ నెల 16వ తేదీ తర్వాత మీ ఇబ్బందులు క్రమక్రమంగా తీరిపోతాయి. మీరు ఎట్టి పరిస్థితిలో మూ శ్రీఆంజనేయస్వామి ప్రదక్షిణాలు మానరాదు. మీ కార్యమజెమ్మగారు రోజూ స్నాన మాచరించిన తర్వాత తులసి ప్రదక్షిణాలు చేయడం మీకు అన్నివిధాలా శుభాన్ని కలుగచేస్తుంది. అయితే ఒక రహస్యమేమంటే కలుగుతున్న ఇబ్బందులను ఎవరి కనుమా లెక్క పెట్టకుండా భగవంతుడిమీద విశ్వాసం లేకుండా వ్యవహరిస్తే కష్టాలు ఎక్కువ మాత్రమే అవుతాయి. ఇకనుండి లేనిచో సత్కార్యమనుకు మంచి పరిణామాన్ని తప్పక యినుంచనే తప్పకుండా మంచిగా అవకాశం.

6. పద్మ తుపనేశ్వరి, హైదరాబాద్:- మీరు అందంగా లేరని అనేవాళ్ళు కేవలం గుడ్డివాళ్ళు మాత్రమే. విజయ చెప్పినా తర్వాత ఏ పేరులోనే ఎంతో అందం ఉంది. కలువ అందవికార అక్షరం కాదు. కనిపిం అందమూ కాదు. వల్లగా ఉండే స్త్రీకన్నా ఎంతో అందగాడు. ఇందుకు ముఖ్యకారణం తెలుసా! ఆతని అందమంతా వర్ణాకృతంలోనే ఉంది ఇతరులను నొప్పించకుండా సరదాగా కబుర్లు చెప్పుటలోనే ఆతని సౌందర్యమంతా ఉంది. అయితే నరదాగా కబుర్లు చెప్పటం ఎలా? అని అడిగవచ్చు కానూ ఎవ్వరికంటేనూ ఏ విధంగానూ తక్కువకాదని విశ్వసించగలిగినప్పుడు మాత్రమే సరదాగా కబుర్లు చెప్పే పరిస్థితి ఏర్పడుతుంది

గతాన్ని మరచిపోకూ భవిష్యత్తును గూర్చి ఆలోచించకుండా వర్తమానంలో ఆనందంగా హాయిగా కాలం గడపటం ఎలాగో తెలుసుకున్నవ్యక్తి- అనగా సరదాగా కబుర్లు చెప్పగలిగిన వ్యక్తిలో ఎంతో అందం ఉంటుంది.

ఈ విషయం సరిగా గ్రహించిన కొద్ది రోజుల్లోనే మీకు మంచి అందగాడైన యువకుడు తరగా అతిస్తాడు

పి. యు.సి. పరీక్ష మాత్రం శ్రద్ధగా చదివి 60శాతం పైగా మార్కులు తెచ్చుకునే ప్రయత్నం చెయ్యండి.

7. ఆర్. సురేంద్రరావు హైదరాబాద్: మీకు ఉన్నత విద్య లభిస్తుంది కాని మీకు ఉద్యోగం చేసుకుంటూనే క్రమక్రమంగా విద్యాభివృద్ధి సాధించగల్గుతారు మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిచేయక తప్పదు ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉండండి. ఏదో ఒకటి తప్పక లభిస్తుంది.

8. వి. ఆంజనేయులు, హైదరాబాద్:- మీకు బహుముఖమైన భవిష్యతుఉంది. మీరు ఉద్యోగం చేసుకుంటూ ఉన్నత విద్యసాధించ గల్గుతారు. గవర్నమెంటు ఉద్యోగం మీకు సరిపడరాదనే చెప్పవచ్చు ఏ వ్యాపార సంస్థలోనైనా ఉద్యోగంలో చేరి విశేషంగా అనుభవం సంపాదించి ముందు ముందుగా గొప్ప పారితోషికపేత కాగల అవకాశాలున్నాయి.

9. కె. ఎస్. స్వామి రాయికొండ:- పరీక్షలలో మంచి మార్కులు సంపాదించుకుంటున్న స్నేహితులలో ఎవరితోనైనా కలసి మీ చదువు సాగించండి ఆహారం నిద్ర. చదువు, సాయంకాలం ఒక గంటసేపు చలగాలిలో విహారం మీమనస్సుకుదృఢత్వాన్ని కలుగుతుస్తాయి.

# ఈ జీవితంలో నిప్పు లేతి లేదు

(శివ కేశి తరువాయి)

సంవత్సరం మందు. సుధారాణిని కలిసేందుకు మనమువ్రతూరిలా కలువలేక పోతున్నాడు పారధి ఎదో చిరియం అడ్డువచ్చింది ఈ విధంగా సుధారాణి ఆలోచనలతో యింటో వంవత్సరం గూడ చదువలేక పోయాడు పారధి సుధారాణి ఇంటివీర యింది పారధి యింకా నూడెంటుగానే ఉన్నాడు

పారధి వివయం బాళ్ళబాళ్ళకు తెలిసింది. ఒకరోజు పారధి మామయ్యగారిని ఎన్నో విధాల వివరించి. చాదాపు సుధారాణిమంచి పారధి మనను మళ్ళీంచాడనే చెప్పవచ్చు. అప్పట్నుంచి సుధారాణియందు పెంపు పోవటంగాని అలోచించటంగాని మానుకున్నాడుపారధి. అమడనంవత్సరమే సుధారాణి పెళ్ళి అయిందని విన్నాడు పారధి. తరువాత తిరిగి తిరిగి బాధే పెళ్ళిపోయింది.

పారధి చదువు పూర్తయిన తరువాత అమ్మా నాన్నలు యిష్టమైన మేనరికాన్ని కాదనలేకపోయాడు. అప్పుడు మళ్ళీ సుధారాణి జ్ఞాపకానికొచ్చింది. అప్పుడు తను తప్పుకుంటు, చేసుకున్నవారిలు మనసులోకి వచ్చి బాధపెడితా ఎలానో అలుపుకున్నాడు. అ తరువాత చెప్పుకోదగ విషయాలు ఏవీ జరగలేదనే చెప్పవచ్చు పరిస్థితులకు రాజీపడి తీవనోపాధికొరకుమద్రాసులో జాయిన్ అయ్యాడు. ఇప్పుడు పారధికి ముగురు పిల్లలు తమధ్యనే ప్రమోషన్ వచ్చింది. కూడ పారధి కుటుంబం సంతోషంగానే వుందని చెప్పవచ్చు.

రోజూమాదిరిగా ఆఫీసుకు పోయేందుకు పాటవ ఆర్డర్‌లో ఎన్నుకొరకు విల్చున్నాడు పారధి. అక్కడి దగ్గరలోనే వున్న సుధామణి ఆశ్చర్యపోయాడు. జాగా ఏళ్ళ తరువాత చూడటంగాంద్ర పోల్చలేకపోయాడు మొదట. ఆమె వలుకరించిన తరువాత గుర్తించాడు. ఏం మార్పులాలో తోచలేదు. ఆమే వలుకరించింది ఎన్నో చెప్పినంతవరకు మాట్లాడుతూనే వున్నాడు పారధి. సుధారాణియు. మాటల్లో తనవైవాహ్యం, పిల్లల సంగతి చెప్పాడు. విడిపోయే ముందు యింటికి తప్పకుండ రమ్మనిఆహ్వానించకుండా ఉండలేకపోయాడు పారధి. తను తప్పక వస్తానని చెప్పి అక్కడను తీసుకుని వెళ్ళిపోయింది సుధారాణి.

• • •

ఆమెను తలచుకున్న కొద్దీ పారధికి దుఃఖం ఆగటం లేదు ఎప్పుడూ ఎంతో బాగుగా అలంకరించుకునే ఆమె యిలా సంస్కారం లేని దానిలాగా ఎందు కలుగుదని ఎంత ఆలోచించుకున్నా తోచనటం లేదు.

పొయ్యంతం ఆఫీసుకు సెలవు పెట్టి ఇంటికి పోయాడు ఊరంతా తిరిగి ఇంటికి రాగానే శ్రీమతి ఎదురుగుండివిరునవ్వుతో బాధ్యతలు దని అడిగాడు ఎదురయ్యాడు. చిరాకుగా రూములోకి పోయాడు. అలుపు గూడ తూర్చుకోకుండా అలా మంచంమీద వెల్లకితా పడ్డాడు. శ్రీమతి కాపి తెచ్చి అగాడు ఉదయంతనకొరకు ఏవరో సుధారాణి వచ్చారని, మీరు తిరుగుతుని, కొద్దిసేపు కూటిగాడతో అడుకునిపోయిందని చెప్పింది శ్రీమతి సారధితో. బాగా మంచి కుటుంబం గూడా రిమార్కు చేసింది.

సుధారాణిని గురించి ఎటూ ఆలోచించుకోలేక పోయాడు పారధి. ఆదివారం యింటికి వస్తానని చెప్పిన తను యీ రోజే ఎందుకు వచ్చిందో గూడ అర్థంచేసుకోలేక పోయాడు. రాత్రంతా సుధారాణిని గురించే ఆలోచించాడు, ఎప్పుడో తనకు పడ్డంది. ఈ రోజు ఎలాగైనా ఆమెను కలుసుకోవాలని ఆమె చెప్పిన అడ్రసు వెతుక్కుంటూ పొందరాదే బయలుదేరాడు. ఇంటికి తాళం దూసి, ఎటూ పాలుపోలేదు. చుట్టుపక్కల తెలుసుకుంటే విషయంనుంచి ఆమె రాలేదని ఆ యింటో తను ఒక్కతే వుంటుందని గూడ చెప్పారు ఎటూ నిర్ణయించలేక ఆఫీసుకు పోయాడు. ఆరోజు టపాలో తెలిసిన దస్తూరి చూచి ఆత్రుతతో కవరువిప్పి చదవటం మొదలెట్టాడు పారధి

డియర్ పారధి,

డియర్ అనటంలో తప్పుచేయలేదనే భావిస్తాను. నా జీవితంలో ఈరోజులాంటిది వుంటుందనుకోలేదు పారధి! ఎన్నో ఏళ్ళుగా దేవిళైతే ఎదురు చూశాను అది ఈరోజు నాకు లభించింది. నిన్ను నా జీవితంలో దూస్తాననుకోలేదు. యిలా రాస్తుంటేబహుశా నాకు నిచ్చివట్టేందని అనుకుంటున్నావు కదూ! నీ యిష్టం ఏమైనా అనుకో.

పారధి మొదటిసారి నిన్నుచూచినపుడు నీ గురించి నేనేమీ వడ్డించుకోలేదు. కాని రానురాను క్లాసులో నీ అణకువ నీనెమ్మది చూచి అనుకోకుండా నీ వైపు ఆకర్షించబడ్డాను. నిన్ను నా మనస్సులో ప్రతిష్ఠించుకున్నాను. నాన్నగారు నీ గురించి పొగిడినపుడు నేను తప్పుచేయలేదనే భావించాను నేను ఒకే కూతురునయినందుకు నాన్నగారు కూడా అడ్డుచెప్పలేదు. మనసు మనుకున్నట్టుగా నిన్ను వదులుకోగూడదని బాగా దదిశాను. కాని ఆశనిపాతంలా నీ రిజల్టు మన మధ్య తీయని వ్రతిబంధాలయ్యాయి. నీవు పూర్తిగామారిపోయావు ఎన్నిసారినిన్నుకలుద్దామన్నా నిన్నుతప్పించుకుని తిరిగావు. నీలోనియినీరియారిటిని పొగొట్ట నిన్ను చదువు వైపు మళ్ళించాలని చూశాను. కాని నా చదువు అయిపోయేంతవరకు నీవు కనపించలేదు నాచదువయిన తరువాత నాన్నగారు పెళ్ళి ప్రయత్నాలు మొదలుపెట్టారు. నేను అడ్డుచెప్పలేక పోయాను. ఎవ్వరికీ తెలియకుండా నీకు వుత్తరం రాశాను గూడ కాని దానికి జవాబు లేదు. నా పెళ్ళి జరిగిపోయింది. గుండె నిబ్బరం చేసుకుని అన్నీ మర్చిపోదామని ప్రయత్నించాను. ఒక విధంగా నా జీవితంతో రాజీపడ్డాను. పెళ్ళయిన సంవత్సరానికి నాన్న వదిపోయాడు.

పూరు ఒక కొడుకు పుట్టాడు. చిరి శ్రమం పెంచింది. ఒక రోజు పాత పుస్తకాలు తిరిగేస్తుంటే ఎలానో నా పాత డైరీ కారికంటపడింది. అప్పటినుంచి నా సంసారంలో అశాంతి బయలుదేరింది నన్ను బాధపడించడం మొదలుపెట్టాడు. వారు నన్ను ఎంత హింసిస్తారో అంతకు రద్దింపులాలో అంతర్గతంగా వున్న నీ జ్ఞాపకాలు నన్ను చుట్టుముట్టాయి నీ దగరకు పరుగెడదామనుకున్నాను కాని నన్ను స్త్రీతత్వమే నిలిపివేసింది. నిన్ను ఒకసారి కడసారి చూసి చచ్చాను యిక వారితో సంసారం చేయలేనని చెప్పి ట్రాన్స్‌ఫర్‌కు అప్లయిచేసి నీవున్నచోటికి వచ్చాను నిన్ను గురించి ఎంత ప్రయత్నించినా ఏ సంగతి తలియలేదు నాకు

(మిగతా 6 వ పేజీలో)

తామర, ఎక్జిమా వంటి పొక్కులు, ఎతెలిట్స్ పురుగు, పొయిసన్ అల్సర్ నేడే నిక్సోడర్మ్ వాడండి. 2 వైలలలో దొరుకును

REV.1

AYURVED SEVASHRAM'S
SEVASHRAM PRODUCTS UDAIPUR
2ND BUMPER OFFER
OVER Rs.1,10,000 IN PRIZES
ENTER THE FILM STAR POPULARITY POLL CONTEST
WIN A CAR OR ANY OF THE 1100 OTHER PRIZES
FIRST PRIZE: AMBASSADOR CAR
11 BAJAJ SCOOTERS
22 MURPHY MANOR
66 KASSELS TABLE FANS
165 HER EXCUTIVE CLOCKS
836 GIFT VOUCHERS OF Rs. 20/- EACH
HURRY—BUY SEVASHRAM PRODUCTS AND ENTER THIS CONTEST
FOR FULL PARTICULARS CONTACT YOUR NEAREST DEALER
AYURVED SEVASHRAM PVT. LTD.
UDAIPUR · VARANASI · HYDERABAD.

బాలాజీ-ముషీరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-00 గం.
సుఖ దుఃఖాలు
డా ఎస్. వి. రంగారావు, చంద్రమోహన్
జూలీ, జాజిశ్రీ, జయలలిత మొ॥
రేపటినుండి స్వర్గం

సుదర్శన్
ఎయిర్ కూల్డ్
నేడే చూడండి
ఉదయం 11-30 గంటలకు
మొదటిసారి ఉదయం ఆటలు
ఉండమ్మా బొట్టుపెడతా
(కొత్త ప్రింటు)
డా॥ కృష్ణ, జమున, దూసాల
జాగర్లమూడి, సూర్యకాంతం
స్త్రీలకు ప్రత్యేక తరగతి రు. 60 పైసలు

Prabhat
నేడు ఉ: 11-30 ఆట
మహామంత్రి తిమ్మరుసు
ఎన్. టి. రామారావు, విజయలక్ష్మి
దేవిక, గుమ్మడి, ప్రభాకర్‌రెడ్డి
ఎన్. వరలక్ష్మి
తదుపరి మార్పు: "పెళ్ళిసంబంధం"

ప్రకాష్-మంగళ్‌హాట్
10 11. 12. 13, 14, 15,16తారీఖులు
ఉదయం 11-30 గంటలకు
మొదటిసారి ఉదయం ఆటలు
చేయిచూడండి ..... క్రొత్తప్రింటు
స్త్రీల్లానోదయాన్ని కలిగించే
మహాత్మురపౌరాణికజానపదచిత్రం
భక్తులపాలిటి కల్పవృక్షం
అజ్ఞి కర్ణాటక వారి.....
A.V.M. సూపర్‌డియోలో నిర్మించిన
కాళహస్తిమహాత్మ్యం
(తిరుమల పులినమహాత్మ్యం చరిత్ర)
శ్రీ కాళహస్తీశ్వరాలయము
శ్రీ రామలింగేశ్వరాలయము
శ్రీ శైలమల్లేశ్వరాలయము
శ్రీ ద్రాక్షారామ భీమేశ్వరాలయములు
శ్రీ కాళహస్తీశ్వరాలయములు
సకుటుంబ సమేతంగా చూచి
తరించండి..... శ్రీ వెంకటేశ్వరా పిక్చర్స్

నేడు ఉదయం 11-30 గం॥లకు
పద్మశ్రీ నాగయ్య నటించి జీవముపోసిన అత్యుత్తమ,
సంగీత భక్తిరస ప్రధాన చిత్రరాజం
రేఖా వారి "త్యాగయ్య" దర్శకుడు: నాగయ్య
(కొత్తప్రింటు) నాగయ్య జయమ్మ
దీపక్-హైదరాబాదు

నేడే చూడండి నేడే చూడండి
హరికృష్ణా పిలింస్‌వారి
రాజమహల్
హరికృష్ణా పిలింస్
కూర్పు-దర్శకత్వం బి.హరిహరాయణ కథ-స్క్రీన్‌ప్లే-నిర్మాత బి.కృష్ణమూర్తి
సాగర్ హైదరాబాద్ | రీగల్ కరీంనగర్ | అప్సర వాల్‌దర్వాజ | మినర్వా సికింద్రాబాద్
నేడు 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9-30
లక్ష్మి-వరంగల్ తదుపరిమార్పు: రమేష్-నిజామాబాద్
—శ్రీ శారద పిలిమ్స్ రిలీజ్

"కిలాడి బుల్లోడు" వర్ణచిత్రంలో ఒక నన్నివేశం

# టర్కీలో హిందీ చలన చిత్రాలకు విశేషమైన ప్రజాదరణ

టర్కీలో భారతీయ చిత్రాలకు మంచి గిరాకీ ఉన్నది. టర్కీ ఎన్నో భారతీయ చిత్రాలను కొన్నది. కొన్నింటిని టర్కిష్ భాషలోకి డబ్ చేసినది. రాజ్ కపూర్ చిత్రాలు "ఆవారా" "సంగమ్" దిలీప్ కుమార్ నటించిన "రామ్ ఔర్ శ్యామ్", ఆర్థికంగా బాగా పోయాయి. రాజ్‌కపూర్, దిలీప్‌కుమార్ కూడా టర్కీలో బాగా పేరుమోసిన నటులు.

టర్కీ దిగుమతి చేసుకున్న చిత్రాలలో బార్‌దర్వేస్తా, గీత్‌గాయా, పథర్‌కే ఫూల్, లీఫ్, ఆర్జూ, జంగ్లీ, లీఫ్ ఆఫ్ బాగ్దాద్, అరౌండ్ ది వరల్డ్, ఫూల్ ఔర్ పత్థర్, బ్రహ్మచారి, గౌరి సాథి గైడ్, మేరా నామ్ దమ్, ఉపకార్, నష్పోంకా సౌదాగర్, మొదలగు ఎన్నో చిత్రాలు ఉన్నాయి.

భారతీయ చలనచిత్రాల ఎగుమతి సంస్థ చైర్మన్ 1970ఆగస్టులో టర్కీని సందర్శించారు. అంతకుముందు టర్కీ ప్రతినిధి వర్గం మన దేశానికివచ్చి వెళ్ళినది.

* * *

## అమెరికాలో జోకర్ విడుదల

అమెరికాలోని న్యూయార్క్, చికాగో, టారంటో, వాన్‌కోవర్, మాంట్రియాల్ అదిగా గల పట్టణాలలో ఆర్. కె. ఫిల్మ్స్ వారి "మేరానామ్ జోకర్" విడుదల అవుతున్నది. ఈ సందర్భంగా రాజ్‌కపూర్ అమెరికా వెళ్ళారు. ఆయన వారం రోజులు అక్కడ ఉండి వస్తారు.

SHARADA TALKIES
SAROORNAGAR
శారదా టాకీసు
(సరూర్‌నగర్)
రోజూ మధ్యాహ్నం 2-45,
సాయంత్రం 6-30, 9-30
శ్రీకృష్ణ విజయం
ఎన్. టి. రామారావు, ఎన్. వి. రంగారావు
రాజనాల, కాంతారావు, నాగభూషణం,
ప్రభాకరరెడ్డి, పద్మనాభం, జమున, హేమ
మాలిని, జయలలిత, దేవిక, రమాప్రభ
(R-6074)

## ఒకే థియేటర్‌లో 15 ఏళ్ళుగా ఆడుతున్న చిత్రం

"విలియమ్స్ బర్గ్-దస్టోరీ ఆఫ్ ఎ ప్లేస్ అండ్ ఎ పీపుల్" అనే సినీమా న్యూయార్క్‌లోని కలోనియల్ విలియమ్స్‌బర్గ్ నమూనార కేంద్రంలోని ఒకటి థియేటర్లలో ఒకదానిలో గడిచిన పదిహేనేళ్ళుగా ప్రదర్శింపబడుతున్నది. ఈ చిత్ర ప్రదర్శనకు సంతోషించిన పదహేనవ వార్షికోత్సవం ఏప్రిల్ ఒకటవ తేదినాడు జరిగినది. కోటి 20 లక్షల మంది దీనిని చూశారు.

* * *

## హేమాంబరధరరావు కొత్త చిత్రం ప్రారంభం

నుభాషిణి ఆర్ ప్రొడక్షన్స్ దర్శక నిర్మాత కె. హేమాంబరధరరావు కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. ప్రసాద్ స్టుడియోలో షూటింగ్ జరుగుతున్న ఈ చిత్రానికి కథ, సంభాషణలు భమిడిపాటి రాధాకృష్ణ వ్రాశారు.

జమున, నాగభూషణం, కృష్ణరాజు, చంద్రమోహన్, అల్లురామలింగయ్య నటవర్గంలో ముఖ్యులు. దాశరథి, నారాయణరెడ్డి, కొనరాజు పాటలు వ్రాశారు. కోదండపాణి సంగీత దర్శకుడు.

* * *

## హిందీచిత్రంలో రమాప్రభ

తెలుగునటి రమాప్రభ బాలాజీ కళామందిర్ వారి "దోఫూల్" హిందీ చిత్రంలో వేషం సంపాదించినది. ఈ చిత్రానికి ఎస్. రామనాథన్ దర్శకుడు.

* * *

## మర్ఫీ మర్ఫీ సోనిక్ స్టీరియో సిస్టమ్

మర్ఫీ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డి. డి. లకన్‌పాల్ సంగీతోత్సవం ఒకటి ఇటీవల బొంబాయిలో ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవానికి ప్రముఖ సంగీత దర్శకులు, విమర్శకులు, సంగీత ప్రియులు హాజరైనారు. ఆ ఉత్సవంలో మర్ఫీ ఎలక్ట్రానిక్ రీసెర్చి, డెవలప్‌మెంట్ సెంటర్ రూపొందించిన మర్ఫీసోనిక్ స్టీరియో సిస్టమ్‌ను ప్రదర్శించి చూపారు.

రేడియో, టేపురికార్డర్ రికార్డ్ ప్లేయర్ ద్వారా లేక మరో విధంగా ఉత్పన్నమయే సంగీతాన్ని ధ్వనిని ఈ సాధనం ద్వారా వినివింపవచ్చు. వేరే గదిలో స్పీకర్లు పెట్టి కూడా వినివింప వచ్చు.

మర్ఫీవారి మల్టిసోనిక స్టీరియో సిస్టమ్ చూడటానికి వచ్చిన సంగీతదర్శకుడు శంకర్‌ను లతమంగేష్కర్‌తో పై చిత్రంలో చూడవచ్చు. దిగువచిత్రంలో సినీనటి మాధవి శ్రీమతి మదన్‌మోహన్ (సంగీతదర్శకుని భార్య) లతమంగేష్కర్ ఉన్నారు.

# చిత్రభూమి

## పాక్ యుద్ధఖైదీలకు వినోదం కల్పించాలని జహాం మోచన

పాకిస్తాని యుద్ధఖైదీలకు వినోదాన్ని సమకూర్చడానికి అనుమతించ పడినదిగా హిందీ చలన చిత్రాల హాస్యనటుడు దర్శక నిర్మాతఅయిన ఐ. యస్. జోహర్ విదేశాంగమంత్రిని కోరారు.

సైనికులకు కళాకారులు వినోదం కలిగించడానికి వెళ్ళడం పరిపాటి అయితే జోహర్ హాస్యనటుడుగనుక కొత్తపద్ధతిలో అభినందించాడు. అయితే యుద్ధసేరనులుకాని వారిచే ఈ వినోదం అని ఆయన స్పష్టం చేశారు.

రెండు దేశాలమధ్య సంబంధాలను బాగు పరచడానికి చలనచిత్రాలు ఫిలిమ్ కళాకారులను మించిన సాధనం మరొకటిలేదని జోహర్ అన్నారు.

భారతదేశం పాకిస్తాన్ యుద్ధఖైదీలను వినోదం కల్పించడంపట్ల చర్య తీసుకున్నట్టయితే అనధ్యాన్ని ప్రపంచమంతా కూడా ప్రశంసించగలదని జోహర్ నర్గిస్ స్వరణసింగీకు పంపిన లేఖ గాముల పేర్కొన్నారు. పైగా పాకిస్తాన్ కూడా భారత యుద్ధఖైదీలపట్ల అలాగే సుహృద్భావంతో వ్యవహరించ వచ్చునని ఆయన ఆశను ప్రకటించారు.

* * *

## "సోమరిపోతు" 14వ తేదీన విడుదల

కల్పనాచిత్ర పేరిట కె.బాబూరావు నిర్మించిన "సోమరిపోతు" ఎటెలేకు ఈ నెల 14వ తేదీనపూరా ద్వారా విడుదలవుతున్నది. ఈ చిత్రంలో చలం "కుంభకర్ణుడిని" పోలిన పాత్ర నిర్వహించాడు. దీనిలో జ్యోతిలక్ష్మి విజయనిర్మల నాయికలు. భమిడిపాటి సంభాషణలు వ్రాశారు. జి. కె. వెంకటేశ్ సంగీతం సమకూర్చారు. వి. రామచంద్రరావు దర్శకుడు.

* * *

## పోలండ్ చిత్రోత్సవంలో భారత చిత్రాలు

పోలండులోని వ్రాక్లాలో జరుగనున్న చిన్న చలనచిత్రాల తాలూకు తొమ్మిదవ అంతర్జాతీయ ఉత్సవంలో పాలొనడానికి నాలుగు చిత్రాలను భారత ప్రభుత్వం ఎన్నిక చేసింది.

వీటిలో మూడింటిని ఫిల్మ్ డివిజన్‌వారు నిర్మించారు. ఈ ఉత్సవం జూన్ 6 నుంచి 11 వరకు జరుగుతుంది.

* * *

## జార్జిస్కాట్‌కు అమెరికన్ పత్రికల అవార్డు

అమెరికన్ పత్రికల సంఘం వారు 1971లో ఉత్తమ నటుడుగా జార్జి స్కాట్‌ను, నటిగా మిస్ ఫోండాను ఎంపిక చేశారు. "ది హాస్పిటల్" చిత్రంలో పాత్రకు గాను స్కాట్‌కు, "ది ఫూల్" చిత్రంలో పాత్రకు గాను ఫోండాకు ఈ గౌరవం లభించినది.

ఈ సంఘంలో 31 దేశ, విదేశ పత్రికలకు సభ్యత్వం ఉన్నది.

"ది లాస్ట్ పిక్చర్ షో" అనే చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా ఎంపిక చేశారు.

## ఈ యేడు దేశంలో ప్రపంచ చిత్రోత్సవం

మన దేశంలో ఈయేడు అంతర్జాతీయ చలన చిత్రోత్సవం జరపాలని ప్రభుత్వం నిర్ణయించినది. ఈ ఉత్సవం గడచిన సంవత్సరం జరగవలసినదికాని జరగలేదు. గత సంవత్సరపు బడ్జెటులో ఈ ఉత్సవానికి 8 లక్షలు కేటాయించారు.

ఈ ఉత్సవాల నిర్వహణకు అనధికార ప్రతినిధులతో కూడిన ఒక ఉత్సవ కమిటీని ఏర్పాటుచేయాలని ఫిలిమ్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్. కె. సంఘీ సూచించారు.

ఈ ఉత్సవానికి ఇప్పటి నుండే సన్నాహాలు ప్రారంభించడం మంచిదని, ఆయన అన్నారు. వివిధదేశాల ప్రభుత్వాలకు చలనచిత్ర సంస్థలకు లేఖలు వ్రాయడం ప్రారంభించాలని ఆయన సూచించారు.

## మా యింటి కోడలు

ఆర్. ఆర్. పిక్చర్స్ బేనర్ క్రింద టి. ఆర్. రామన్న తమిళంలో నిర్మించిన "మాయింటికోడలు"ను బి. ఎస్. మూర్తి తెలుగుచేశారు. దీనికి కె. సుబ్రహ్మణ్యం వ్రాసిన కథలో కొత్తదనంకన్న పాతపాలే ఎక్కువ. భార్య సంసారజీవితాన్ని పొందడానికి భర్తపై దాడిచేసుంది. దానిలో సన్నివేశాలే పరిటలుగా తుదుర్చుకుంటుంది. అదే కథలో ఉన్న నవ్యత. దీనికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చి సినీతరహా సెంటిమెంట్‌ను తగించి చిత్రంతీసే ఇది "కలెక్టర్ జానకి" లాగే కొత్తతరహా చిత్రం అనిపించుకునేది. కాని చిత్రీకరణలో నవ్యతలేని కారణంగా ఇద్దరు పెళ్ళాల మగని కథగా, ఒక పెళ్ళాం త్యాగం (అంటె పాణం) చేయడం తక్కిన ఇద్దరు ఆమె పొలోక పూలమాల పెయ్యంలో పశ్చాత్తాపం అనిపించుకుని ముగిసేకథగా మారిపోయినది.

ఈ కథలో ఊగిసలాడడానికి కథకునితోపాటు సంభాషణల రచయిత నరసరాజు కూడా పాడ్డుతు. కొన్ని సన్నివేశాలలో ఆయన సహజమైన సంభాషణలు వినినా ముఖ్యమైన చోట పట్టు తప్పిపోయారు. మరొకస్త్రీని పెళ్ళాడిన తన భర్త తనతో కాపురం చెసేవిధంగా చట్టరీత్యా చర్యతీసుకోమని కోరడానికి వచ్చిన క్లయింట్‌కు వకీలు (ఆడదైనా) నీ సంసార నిలబెడతానని "మంగళ సూత్రం మీద ప్రమాణం" చేయడంఏమిటి? అంతటితో ఆగక నా పాణాలర్పించైనా ఆ పని చేసానంటుంది. క్లయింట్ తన భర్త మొదటిభార్యఅని అప్పటికామకు తెలియదు. అలాగే అత్తగారిచేత మొదటికోడలు అంతు చూసాననిపించారు. బహుశా వివరణ చూశారా అమ్మా నా కూతురు అంతం అవ్వడు నీ మనసు చల్లబడిందా అని వియ్యంకుడుచేతఅనిపించడానికికేమోపాత్ర స్వభావానికి సరిపడని ఆ డైలాగు వ్రాశారు.

అదే అరవయానలో విలన్ యం ఆర్. ఆర్. వాసు మాటాడిననంభాషణలుచాలానమ్మంగా వ్రాశారు. మిత్రునిజన్మదినోత్సవంలో ఆయన లఘు ప్రసంగం, నర్తకి కాంత ఇంటికి వెళ్ళినప్పుడు ఆయన తమ కోర్కె వెళ్ళబుచ్చినతీరు ఉదాహరణలు-అనువాద చిత్రాలలో మూల చిత్రపు సంభాషణం ప్రభావం ఉండకతప్పదు. కాని రచయిత తన శైలిని నిలబెట్టుకోవాలిగదా!

ఈ చిత్రానికి కథానాయకుడు ఉండాలిగనుక హరనాథ్ ఉన్నాడు. అంటనాయికలుగా జమున, జాజిశ్రీ. మాత్రం పాత్రోచితంగా నటించారు.

ఇందులో చాలా భాగం రంగులలో తీశారు. కార్‌చేజింగ్ దృశ్యాలను కొత్తపంథాలో తీశారు.

పద్మనాభం, రమాప్రభల హిట్స్ ఉపాఖ్యానం హాస్యరసాన్ని అందిస్తుంది. శ్రీశ్రీ హిప్పీ పాట వ్రాశారు. కాని ప్రత్యేకత ఏమిలేదు. ఉన్న ఐదు పాటలలో ఆర్ద్రవ్రాసిన నవమోహనాంగా మురళిధరా అనే పాట శాస్త్రీయ బాణీలో సాగి బాగుంది. ఆర్. గోవర్ధన్ సంగీతంలో కూడా ప్రత్యేకత ఏమీ లేదు. శ్రీకాంత్ దర్శకత్వం వహించారు.

రచనలో నంవిధాన రచనలో శ్రద్ధ వహించి రాణించేముడివదార్థం ఉన్నచిత్రం.

## ఈ జీవితంలో నిష్కృతి లేదు

(5వ పేజీ తరువాయి)

యీ మద్రాసు ట్రాన్స్‌ఫర్ అయితే ఈ ఐదేళ్ళనుంచి యిక్కడే వుంటున్నాను. యీ మధ్యనే యిలు మార్చినందుకు పార్టనర్‌తో బస్సు ఎక్కేందుకు వచ్చాను. రోజులాగా ఈ రోజు అనుకోని విధంగా నా కలలు ఫలించాయి. ఎదో ప్రశాంతత నన్ను ఆవరించింది. యిక ఈ జీవితంలో ఏమీ అక్కరలేదు. నీవిచ్చిన అడవు తీసుకుని అద్భుతపంతురాలయిన నీభార్యను చూడామని నీవు పోయిన వెంటనే నీ యింటికిపోయాను. నీమీద ఆమెకుండే అనురాగం చూసి. మీ మధ్య నేను వుంటే ఏమయినా కలతలు రావచ్చునేమోనని శాశ్వతంగా ఈ లోకంనుంచి సెలవుతీసుకుంటున్నాను. ఈ దాతృత్వం నీకు ముట్టేపరకు బహుశా నేను సముద్రగర్భంలో కలిసిపోయుంటాను. ఈ ఆరోగ్యరాలిని గురించి ఆలోచించకు.

చివరిసారిగా సెలవు తీసుకుంటూ
ఒకప్పటి
నీ
సుధ

సారథి కంటిలోనుంచి ఏకధారగావచ్చే నీరు పుతరాన్ని తడిసేశాయి. ఈ పాపిష్టి బతికొరకు నీవు ఆహుతి అయ్యావా సుధా అని మనసులోనే బాధపడుతూ, యిక తనకు ఈ జీవితంలో నిష్కృతిలేదని నిశ్చయించుకున్నాడు. పాపం సారథి.

ఎల్లప్పుడు వాడండి
మద్రాసు జాడీబీడి
మంచి పొగాకుతో తయారైనది
ప్రతిచోట అమ్మబడును
ఎక్కడ నా అడగండి
తయారు చేయువారు:
మద్రాసు జాడీ బీడి ఫ్యాక్టరీ
పోతబోయిగూడ సికింద్రాబాద్
ఫోన్ 72624
(JAMSHEED)

పద డార్లింగ్ నీ దాహం తీరుస్తాను
నీకు కొంచం లిమ్కా తాగిస్తాను
ఆహా! ఏమి మజా!
లిమ్కా—కమ్మగా తియ్యగా పులగా ఉండే వాసియు. పసందైన నిమ్మ వాసన. ఒక్కసారి తాగితే తెలుస్తుంది దాని మజా. అయినోటానికో సారి—దాహాన్ని క్షణంలో తీర్చుతుంది. మనస్సుకు ఉల్లాసాన్నిస్తుంది. నిజమేనే—కొత్త తరహాతానిస్తుంది. మరో పానీయంతో కలిపి తాగితే ఇదో కొత్త మజా నిస్తుంది. శాస్త్రీయ పద్ధతులలో పరిశుభ్రమైన స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రంగా ఆవిరితో కడిగిన సీసా—లిమ్కా అన్న పదాల అక్షరాలే పరిశుద్ధమైన వాసియం.
లిమ్కా
నిమ్మ కాయ పేరులా మజా నిమ్మగల వాసియం

గ్లాక్సోస్-డి వేసవి అలసటను
తక్షణం పోగొట్టగలదు!

గ్లాక్సోస్-డి ఎన్నో రుచికర మార్గాలలో తీసుకోండి!
రోజులు వేడెక్కిన కొద్దీ, మీరు తేలికగా అలిసి పోగలరు. మీ శక్తి అంతా ఏమైందా అని ఆశ్చర్యం మీకు కలుగుతుంది.
చల్లపరచు గ్లాక్సోస్-డి తెచ్చుకోండి. ఒక గ్లాసు నీళ్లలో రెండు చెంచాలను కలపండి.
మీరు త్రాగేటప్పుడు, ఉప్పొంగే శక్తిని పొందండి.
ఎందువలనంటే గ్లాక్సోస్-డి మిమ్మల్ని కార్యావరణకు శక్తి గూర్చగలదు—తక్షణమే.
అదొక మహత్తరానుభూతి,




GP/GL/27